క్లుప్తంగా

పులివెందుల ఎంఈఓ 2గా రామానాయుడు



పులివెందుల రూరల్ : స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో శుక్రవారం పులివెందుల నూతన ఎంఈఓ–2గా ఎస్.రామానాయుడు బాధ్యత లు చేపట్టారు. ఆయన గతంలో తొండూరు మండలం అగడూరు, వేముల ఉన్నత పాఠశాలల్లో హెడ్మాస్టర్‌గా విధులు నిర్వహించారు.

సమాన పనికి సమాన వేతనం కల్పించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న ఏఎన్ఎంలు, సిబ్బంది

పులివెందుల రూరల్ : స్థానిక ప్రభుత్వాసుపత్రిలో నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని శుక్రవారం ఉదయం ప్రభుత్వాసుపత్రి ఎదుట ఏఎన్ఎంలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న నేషనల్ హెల్త్ మిషన్ కింద పనిచేస్తున్న ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని.. అలాగే పాత జీఓ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

మండలస్థాయి క్రీడా ఎంపికలు పూర్తి



ఎంపికలను పరిశీలిస్తున్న ఎంపీడీవో జుబేద

వల్లూరు : కడప పట్టణంలోని డాక్టర్ వైఎస్ఆర్ క్రీడా పాఠశాలలో 4, 5 తరగతుల్లో ప్రవేశాలకుగానూ వల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం మండల స్థాయి ఎంపికలను నిర్వహించారు. ఎంపీడీవో జుబేద, ఎంఈవో లిల్లెమ్మ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఎంపికలకు హాజరైన విద్యార్థులకు వివిధ క్రీడాంశాల్లో పోటీలను నిర్వహించారు. ప్రతిభ చూపిన నలుగురు విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎంఈవో–2 విజయరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యకు మొదటి ప్రాధాన్యత

వేంపల్లె : రాష్ట్ర ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తోందని వేంపల్లె ఎంఈఓ–2 స్టాలిన్ బజాక్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మెయిన్ బజార్‌లోని దివ్యాంగుల భవిత్ సెంటర్‌లో పిల్లలకు జగనన్న విద్యా కానుక పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపీపీ లక్ష్మీగాయత్రి, పాఠశాల హెచ్ఎం నరసింహారెడ్డిల సొంత నిధులతో ఏర్పాటు చేసిన నోటు పుస్తకాలు, పెన్నులు ఎంఈఓ–2 చేతులమీదుగా విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో రిటైర్డు హెచ్ఎం వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయులు, ఐఈఆర్టీలు, సీఆర్పీ, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ మహిళలకు ఉద్యోగ అవకాశాలు

పులివెందుల : పులివెందుల ఏరియా డెవలప్‌మెంట్ ఏజెన్సీ(పాడా) ఆధ్వర్యంలో పట్టణ మరియు గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతులకు శిక్షణతో నిమిత్తం లేకుండా ఆయిల్ డిక్సన్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో నేరుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26వ తేదీన వేంపల్లె వెలుగు ఆఫీసులో ఆయిల్ డిక్సన్ టెక్నాలజీ కంపెనీ అసెంబుల్ ఆపరేటర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తోందని.. ఈ ఇంటర్వ్యూలకు 18 ఏళ్ల నుంచి 26 ఏళ్ల వయస్సు గల మహిళలు అర్హులన్నారు. అభ్యర్థులు ఆధార్ కార్డుతోపాటు తమ విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు తీసుకరావాలన్నారు. మరిన్ని వివరాలకు 83744 91240, 8640015507 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

చెక్‌బౌన్స్ కేసులో జైలు శిక్ష

కమలాపురం : ఎర్రగుంట్ల పట్టణానికి చెందిన విజయవాణి స్కూల్ కరస్పాండెంట్ వీరారెడ్డికి చెక్ బౌన్స్ కేసులో కమలాపురం జూనియర్ సివిల్ కోర్టు మెజిస్ట్రేట్ లావణ్య జైలు శిక్ష, జరిమానా విధించారని న్యాయవాదులు కొర్రపాటి రవీంద్ర ప్రసాద్, బూసుపాటి ఉదయ్ కిరణ్‌లు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. వీరారెడ్డికి అదే పట్టణానికి చెందిన సుబ్బారెడ్డి 2018లో రూ.30 లక్షలు అప్పుగా ఇచ్చాడు. అప్పు తీసుకున్న వీరారెడ్డి.. సుబ్బారెడ్డికి చెక్కులు ఇచ్చాడు. అయితే వీరారెడ్డి బ్యాంక్ ఖాతాలో డబ్బులు లేక పోవడంతో చెక్కులు బౌన్స్ అయ్యాయి. దీంతో బాధితుడు సుబ్బారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. పూర్వాపరాలు పరిశీలించిన మెజిస్ట్రేట్ లావణ్య శుక్రవారం తీర్పు ఇచ్చారు. చెక్ బౌన్స్ కేసులో వీరారెడ్డికి ఆరు నెలలు జైలు శిక్షతోపాటు రూ.30 లక్షల జరిమానా విధించారు. జరిమానా చెల్లించక పోతే మరో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించాలని తీర్పు వెలువరించారని సంబంధిత న్యాయవాదులు అందులో పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- రూ. 25.70 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ
- ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

చెన్నూరు : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని అందుకే కోట్లాది రూపాయలతో గ్రామాల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని కమలాపురం ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని రాచిన్నాయపల్లె వద్ద బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి మాట్లాడారు. మండల అభివృద్ధిలో భాగంగా రూ.25.70 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశామన్నారు. ఈ పనులను కడప బైపాస్ రోడ్డు దేవునికడప ఆర్చి వద్దనుంచి వాటర్ గండి రోడ్డు ఓబులంపల్లి, ముండ్లపల్లి, రామనపల్లి, రాచినాయపల్లి మీదుగా పాత టోల్గేట్ వరకు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో రెండు బ్రిడ్జీలు ఉంటాయన్నారు. ఒకటి ముండ్లపల్లె వంక వద్ద, రెండవది రాచినాయపల్లి బుగ్గవంక మీద నిర్మించనున్నారు. దీంతో ఎనిమిది గ్రామాల ప్రజలకు రవాణా సౌలభ్యం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాసీమబాబు, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, సర్పంచులు, సొంటం నారాయణరెడ్డి, అల్లాడు పాండురంగారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, తుంగ చంద్రశేఖర్‌యాదవ్, చల్లా వెంకటసుబ్బారెడ్డి, పుత్తా వేణుగోపాల్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, బాబురెడ్డి, చంద్రఓబులరెడ్డి, శివారెడ్డి, కమలాకర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజలకు రక్ష... జగనన్న సురక్ష...

కమలాపురం : దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని ఈ పథకం ప్రజలకు రక్ష అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కమలాపురం వార్డు–1 సచివాలయ పరిధిలోని క్రిష్ణానగర్, గిడ్డంగి వీధి, తెలుగు వీధి తదితర కాలనీల్లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ప్రతి గడపలో ప్రజల నుంచి వస్తున్న సమస్యలను సావధానంగా విన్నారు. వాటిని పరిష్కరించాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా క్రిష్ణానగర్‌లో తాగునీటి సమస్య ఉందని, నీరు సరఫరా కాక పోవడంతో దూరం నుంచి నీరు తెచ్చుకుంటున్నామని నివాసితులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రావడంతో వారం రోజుల్లో పైప్ లైన్ ఏర్పాటు చేసి నీటి సరఫరా చేయాలని మునిసిపల్ కమిషనర్ రాజశేఖర్‌కు ఆదేశించారు. ఈ ఈనెల రోజుల్లో అర్హులుగా ఉండి పథకాలు అందని వారు ఉండకూడదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, మహ్మద్ సాదిక్, హిదాయత్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, మోహన్‌రెడ్డి, ఆర్‌వీఎస్ఆర్, మస్తాన్, శంకర్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, గంగాధర్‌రెడ్డి, మోనార్క్, జావీద్, దేవదానం, జెట్టి నగేష్, ఖాజాపీర్, అంబటి సురేష్, నిఖిల్‌రెడ్డి, హీరామియ్య, మర్రి సుబ్బన్న, చంద్రపాల్, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్నాం

– ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి

కొండాపురం : గండికోట జలాశయం కింద ముంపునకుగురైన గ్రామాలవారికి రెండో విడత అదనపు పరిహారం ఇస్తామన్న మాట ప్రకారం రూ.10 లక్షలు పరిహారం ఇచ్చి సీఎం జగనన్న మాట నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన కొండాపురంలోని శాంతినగర్‌లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమపథకాల కరపత్రం ప్రజలకు అందజేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ గండికోట నిర్వాసితులకు అదనపు పరిహారం అందజేశామని మొదటి విడత గ్రామాలకు ఇవ్వడానికి అధికారులు నిర్వాసితులతో ఆధారాలు తీసుకుంటున్నారన్నారు. త్వరలోనే వారికి కూడా పరిహారం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కొండు వాసుదేవరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నీలకంఠారెడ్డి, కొండువినోద్‌రెడ్డి, రామంజల్‌రెడ్డి, చోటు, బుజ్జి, బాలనాగిరెడ్డి, పెద్దిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేపు ప్రముఖ వైద్య నిపుణుల రాక

– ఉచిత షుగర్ పరీక్షలు

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో (రేపు) ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. చర్మవ్యాధుల ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్‌ఫెక్షన్, మొటిమలు, బొదులు, దద్దుర్లు, చుండ్రు తదితర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రముఖ కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ దినేష్‌కుమార్‌రెడ్డి కిడ్నీలో రాళ్లు, కిడ్నీ వాపు, కిడ్నీలో గడ్డలు, కిడ్నీ అండ్ యూరిన్ ఇన్ఫెక్షన్, మూత్ర సమస్యలు, తదితర వాటికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ వైద్యులు డాక్టర్ డి.వి.నారాయణరెడ్డి ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో ఉండి ఎండోస్కోపీ, కోలోనోస్కోపీ, అన్ని జీర్ణకోశ, లివర్, ఫ్యాంక్రియాస్ క్యాన్సర్‌లకు ఆపరేషన్లు చేస్తారన్నారు. అలాగే ప్రముఖ షుగర్ స్పెషలిస్ట్ డాక్టర్ వై.జి.హర్షవర్ధన్‌రెడ్డి ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. షుగర్ పరీక్షలు చేయించుకోవాలనుకునేవారు పడగడపున ఏమి తినకుండా రావాలన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

'జగనన్న సురక్ష'ను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న ఎంపీపీ ఎం.అమృత

లింగాల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ ఎం.అమృత కోరారు. శుక్రవారం స్థానిక లింగాల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు కుల, మత, పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందిస్తున్నారని.. ఇంకా ప్రభుత్వ పథకాలు అందని వారు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధి పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జులై 1వ తేదీ నుంచి సచివాలయాల వారీగా జులై నెలాఖరు వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఇందులో నాయకులు, అధికారులు, ప్రజలు చురుగ్గా పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. తహసీల్దార్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీ మేరకు చుక్కల భూములను రైతులకు పట్టా భూములుగా మార్చడం జరుగుతోందన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పట్టా భూములుగా మారని చుక్కల భూములను పట్టా భూములుగా మార్చేందుకు నివేదికలు తయారు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం సమగ్ర భూసర్వే ద్వారా భూ సమస్యలను పరిష్కరించేందుకు డ్రోన్ల ద్వారా మ్యాప్‌లు తయారు చేసి సర్వేయర్లు భూ సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. అదేవిధంగా ఎంపీడీఓ సురేంద్రనాథ్ మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల సేవలను ఉచితంగా అందించనున్నారని.. వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి వారికి అవసరమైన సర్టిఫికెట్లను ఉచితంగా అందించడం జరుగుతుందని దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏఓ రమేష్ మాట్లాడుతూ పీఎం కిసాన్ పథక జాబితాలో ఉన్న రైతులు ఈకేవైసీ విరివిగా చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, జెడ్పీటీసీ పుష్ప, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కర్ణా రమేష్‌కుమార్‌రెడ్డి, డీటీ త్రిభువన్‌రెడ్డి, పీఆర్ ఏఈ మనోహర్‌రెడ్డి, ఎంఈఓ నారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు, మండలస్థాయి అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ద్వారా అర్హుల గుర్తింపు

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : అర్హులుగా ఉండి పథకాలు అందని వారిని గుర్తించి వారికి పథకాలు అందజేయడమే జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశం అని మైలవరం ఎంపీడీఓ వై. రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు మండల వైస్ ఎంపీపీ రామయ్య, ఎంపీటీసీ బాలకొండయ్య, సర్పంచ్ సోనభాయ్, మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి, వలంటీర్లు, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంపై అవగాహన

పులివెందుల టౌన్ : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో శుక్రవారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్‌లు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వారందరికి ప్రభుత్వ పథఖాలు అందించడమే జగనన్న సురక్ష పథక ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అనంతరం పెద్దరంగాపురం సచివాలయ పరిధిలోని జయమ్మ కాలనీలో సచివాలయ సిబ్బందితో కలిసి వారు జగనన్న సురక్ష పథకం గురించి ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలతో అధిక వసూలు

వేంపల్లె : ట్రూ అప్ చార్జీలతో ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంటోందని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తెలిపారు. శుక్రవారం స్థానిక వేంపల్లె ఎస్టీయూ భవన్‌లో సీపీఐ పులివెందుల ఏరియా సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శిమాట్లాడుతూ గత నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రల నడ్డి విరిచారని విమర్శించారు. ఈనెల 30వ తేదీన విద్యుత్ భవన్ వద్ద జరిగే ఆందోళనలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ



రైతులకు వ్యవసాయ పనిముట్లను అందిస్తున్న వైఎస్ మధురెడ్డి, తదితరులు

తొండూరు : మండల పరిధిలోని సంతకొవ్వూరు, ఊడవగండ్ల మైక్రోవాటర్ షెడ్ కింద రైతులకు మంజూరైన వ్యవసాయ పనిముట్లను శుక్రవారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మైక్రో వాటర్ షెడ్ పథకం రైతులకు చాలా ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ పథకం కింద రైతులకు పైపులు, తైవాన్ స్ప్రేయర్లను సబ్సిడీతో పంపిణీ చేస్తున్నామన్నారు. అనంతరం ఊడవగండ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వైఎస్ మధురెడ్డి రూ.3 వేలు విలువ చేసే పుస్తకాలు, పెన్నులు, అట్ట, నోటుపుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకుడు రామమునిరెడ్డి, సర్పంచ్ శశికాంత్‌రెడ్డి, ఎంపీటీసీ శివశంకర్‌రెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్ ఈశ్వరరెడ్డి, వాటర్ షెడ్ అధికారి రఘునాథరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

స్వగ్రామంలో శ్రీనివాసులురెడ్డి అంత్యక్రియలు



అంత్యక్రియల్లో పాల్గొన్న ఏపీఎస్ఆర్‌టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి

వల్లూరు : కడప పట్టణంలో హత్యకు గురైన శ్రీనివాసులురెడ్డి మృతదేహం శుక్రవారం సాయంత్రం అతని స్వగ్రామమైన వల్లూరు మండలంలోని చిన్న నాగిరెడ్డిపల్లెకు చేరింది. బంధువులు, గ్రామస్తులు, స్నేహితుల మధ్య అంత్యక్రియలను నిర్వహించారు. ఏపీఎస్ ఆర్‌టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి శ్రీనివాసులురెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైఎస్ఆర్‌సీపీ వల్లూరు మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీ గంగయ్య, మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నేతలు ఓబీ సుబ్బారెడ్డి, ఇందిరెడ్డి శంకర్‌రెడ్డి, రామమోహన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, నాగ సుబ్బారెడ్డి, రామకృష్ణారెడ్డి, విజయ హోటల్స్ అధినేత మాధవరెడ్డి, మాచిరెడ్డిపల్లె శంకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దోమల నియంత్రణ మనందరి బాధ్యత



డ్రమ్ములో ఉన్న నీటిని పారవేస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది

వేంపల్లె : దోమల నియంత్రణ మనందరి బాధ్యత అని పీహెచ్‌సీ డాక్టర్ స్వాతిసాయి పేర్కొన్నారు. శుక్రవారం తాళ్లపల్లె పీహెచ్‌సీ పరిధిలో మలేరియా మాసోత్సవాల సందర్భంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి ఆధ్వర్యంలో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి లార్వా ఉన్న నీటిలో అబేట్ పిచికారి చేసి మలేరియా, డెంగీ వ్యాధులపై అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ షఫివున్నీషా, సీహెచ్ఓ వెంకటరత్నం, సూపర్‌వైజర్ వెంకటలక్షుమ్మ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నాణ్యమైన ఎరువులు విక్రయించాలి



మన గ్రోమోర్ షాపును తనిఖీ చేస్తున్న ఏఓ, ఎస్ఐ

వేంపల్లె : రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయించాలని ఏఓ రాజేంద్రప్రసాద్, ఎస్ఐ తిరుపాల్ నాయక్‌లు ఎరువు ల దుకాణదారులకు సూచించారు. శుక్రవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఉనన మన గ్రోమోర్ షాపును వారు తనిఖీ చేసి స్టార్ రిజిష్టర్‌ను పరిశీలించారు. అధిక రేట్లకు విక్రయిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. షాపుల వద్ద ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల ధరల పట్టికను ప్రదర్శించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి నిలువెత్తు సాక్ష్యం జగనన్న సురక్ష

పులివెందుల రూరల్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధికి నిలువెత్తు సాక్ష్యం జగనన్న సురక్ష అని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ మరకా శివకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం పులివెందులలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఇటువంటి కార్యక్రమం శుక్రవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించడం రాష్ట్ర ప్రజల అదృష్టమన్నారు. ఇటువంటి ప్రాయోజిత కార్యక్రమాన్ని దేశంలో ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి అమలు చేయలేదన్నారు. గుర్తించిన సమస్యకు అధికారులందరూ కలిసి పరిష్కారం అందించడం జగనన్న సురక్ష కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అధికారులే ఇంటి వద్దకు వచ్చి సమస్యను గుర్తించి ఎప్పటికప్పుడు ఆ సమస్యకు పరిష్కారం అందించడమనేది చరిత్రలో ఇదే మొదటిసారి అన్నారు. ప్రజలందరూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

కమలాపురం : స్థానిక వార్డు–1 సచివాలయం పరిధిలోని శనివారం జరిగే గడప గపడకు మ న ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే రవీంద్ర నాథ్‌రెడ్డి హాజరు కానున్నారని మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల మండలస్థాయి అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆయన కోరారు.

జగనన్న సురక్షతో పేదవారికి రక్ష



పులివెందులలో సీఎం వీడియో కాన్ఫరెన్స్‌ను తిలకిస్తున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



వేములలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి



వేంపల్లెలో సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో జెడ్పీటీసీ, ఎంపీపీ, తదితరులు

పులివెందుల రూరల్ : జగనన్న సురక్ష పథకం పేద వారికి రక్షణ లాంటిదని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన బ్రాహ్మణపల్లెరోడ్డులోని శ్రీకర్ కల్యాణమండపంలో జరిగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్షపై ఈనెల 24నుంచి సచివాలయ సిబ్బంది, వలంటీర్ల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. జులై 1 నుంచి సచివాలయాల వద్ద నాలుగు వారాలపాటు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తామన్నారు. జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సేవలకు ఉచితంగా సేవలు అందిస్తారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి మేలు చేయడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమన్నారు. మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, సచివాలయాల కన్వీనర్ చంద్రమౌళి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కౌన్సిలర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ వెంకటబయపురెడ్డిలు కోరారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు వారు సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతి గ్రామంలోనూ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలను, సంక్షేమ పథకాలపై తెలుసుకోవడమే జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి మేలు జరగాలన్నదే సీఎం వైఎస్ జగన్ ఆశయమని.. అర్హులైన ఏ ఒక్కరు లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదనే ఈ కార్యక్రమం ద్వారా సంక్షేమ ఫలాలు అందించాలన్నదే జగనన్న సురక్ష లక్ష్యమన్నారు. జులై 1వ తేదీనుంచి నెల రోజులపాటు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమంపై శుక్రవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి, తహసీల్దార్ వెంకటసుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, మాజీ ఎంపీటీసీ మల్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం వల్ల ప్రజలకు పనులు మరింత సులభతరంగా ఉంటాయని మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో సీఎం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ పి.జగన్నాథ్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. ఈనెల 24వ తేదీ నుంచి వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రజాప్రతినిధులు బృందంగా ఏర్పాడి పది రోజుల పాటు ప్రతి ఇంటిని సందర్శించాలన్నారు. జూలై 1వ తేదీ నుంచి ప్రతి సచివాలయాలలో క్యాంప్‌లు నిర్వహించి పథకాల సమస్యలను పరిష్కరించడంలో సర్వీసు ఫీజు లేకుండానే అవసరమైన సర్టిఫికెట్లను అందజేయాలన్నారు. కో ఆప్షన్ సభ్యులు డి.సూర్యనారాయణరెడ్డి, మహమ్మద్ రఫీ, కౌన్సిలర్ ఎరికలరెడ్డి, ఏఈ సురేష్, ఆర్ఓ గంగిరెడ్డిలు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : అర్హులై ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పొందని వారిని గుర్తించి మేలు చేయడమే జగనన్న సురక్ష లక్ష్యమని వేంపల్లె జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రిలు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లె క్యాంపు కార్యాలయంలో లాంచనంగా ప్రారంభించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో వేంపల్లె 5వ గ్రామ సచివాలయంలో వారు పాల్గొన్నారు. ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి, ఏఓ రాజేంద్ర ప్రసాద్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

లింగాల : జగన్న సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మండలస్థాయి అన్ని శాఖల అధికారులకు తగిన సూచనలు, సలహాలు అందించారు.

ఎర్రగుంట్ల మండల ఇన్‌చార్జి మూలె సురేంద్రనాథ్‌రెడ్డి మృతి

ఎర్రగుంట్ల : జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్న ఎర్రగుంట్ల మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి మూలె సురేంద్రనాథ్‌రెడ్డి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఈయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండేవారు. శనివారం ఆయనను తన స్వగ్రామంకు తీసుకురానున్నారు. ఈయన మృతిపై మండల వైఎస్సార్‌సీపీ నాయకులు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకోవాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు జాబ్‌మేళాలను నిర్వహిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి అందెల సురేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో జాబ్‌మేళాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకుగాను వివిధ సంస్థల ఆధ్వర్యంలో జాబ్‌మేళాలు నిర్వహిస్తోందన్నారు. ఏ సంస్థలోనైనా కష్టపడి పనిచేస్తే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని సూచించారు. అనంతరం ప్రభుత్వ ఐటీఐ మైనార్టీ కళాశాలలో విద్యార్థులకు కెరీర్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఐటీఐ తర్వాత ఎలాంటి కోర్సులు చదవాలో వివరించారు.